## ప్రారంభమైన పంటకోత ప్రయోగాలు

బత్తలపల్లి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త



పంటకోత ప్రయోగం చేస్తున్న అధికారులు

రైతులు ఖరీఫ్ సీజనులో సాగు చేసిన వేరుశనగ పంటలో అధికారులు పంటకోత ప్రయోగాలు మొదలుపెట్టారు. బుధవారం మండలకేంద్రంలోని రైతు పురుషోత్తంకు చెందిన 282.1 సర్వేనెంబరు పొలంలో పంటకోత ప్రయోగాలు నిర్వహించారు. ఏఓ ఓబిరెడ్డి పర్యవేక్షణలో ఏఎస్ఓ డాక్టర్ లక్ష్మిరసింహాశర్మ 5ఇంటు5 నిష్పత్తిలో నిర్వహించిన ప్రయోగాలలో దిగుబడి 4.650కేజీలు వచ్చింది. నీటిపారదల కింద ఈ సర్వేఎంబరు వుండడంతో దిగుబడి ఎక్కువ వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ఉపేంద్రరెడ్డి, విహెచ్ఏ హసీనా, విఆర్ఏ నరసింహులు, టిడిపి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## సిఐ రామారావును సన్మానించిన బిజేపి నాయకులు

మడకశిర సెప్టంబర్ 25 ప్రభాతవార్త;



సిఐ రామారావును సన్మానించిన బిజేపి నాయకులు

మడకశిర పట్టణ సిఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన రామారావును బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా జోనల్ ఇంఛార్జ్ ఎస్.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. సిఐ రామారావు మాట్లాడుతూ శాంతి భద్రత విషయంలో రాజీలేకుండా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా మడకశిర అసెంబ్లీ ఇంఛార్జ్ డాక్టర్ కెఆర్వి.గుప్తా, లక్ష్మినారాయణ, లెంకప్ప, నారాయణప్ప, మఠం లక్ష్మినారాయణ, హంపన్న, నారాయణప్ప, చీపులేటి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పండిట్ దీన్‌దయాల్ జయంతి వేడుకలు

మడకశిర సెప్టంబర్ 25 ప్రభాతవార్త;



దీన దయాల్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

పట్టణంలోని సుకన్య ఆసుపత్రి ఆవరణంలో బిజేపి రాష్ట్ర కిసాన్ మోర్చా జోనల్ ఇంఛార్జ్ ఎస్.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పండిత్ దీన్ దయాల్ 108వజయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. భారతీయ జనసంఘ్ పూర్వ జాతీయ అధ్యక్షులు ఏకాత్మత మానవతావాతి సాద్ధాంతకర్త అత్యోందయ లక్ష్యంగా నవభారత నిర్మితమవ్వాలని పార్టీకి దిశ నిర్దేశం చేసిన దివంగత పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ 108 వ జయంతి సంరద్భంగా 178,179 బూతుల్లో బిజేపి నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆయన చేసిన సేవలను కొనియాడారు. దివంగత పండిత్ దీన్ దయాల్ ఆశయాల సాధన కోసం ప్రతిఒక్కరూ సమిష్ఠిగా కృషిచేయాలని అన్నారు. ఆయనలాగా ప్రతి ఒక్కరు జాతీయవాదం మానవతావాదం అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా మడకశిర అసెంబ్లీ ఇంఛార్జ్ డాక్టర్ కెఆర్వి.గుప్తా, లక్ష్మినారాయణ, లెంకప్ప, నారాయణప్ప, మఠం లక్ష్మినారాయణ, హంపన్న, నారాయణప్పల తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 1 నుంచి గొర్రెలు, మేకల్లో నట్టల నివారణ టీకాలు

**-జిల్లాలో 27 లక్షల గొర్రెలు, మేకలు ఉన్నట్లు నిర్ధారణ**

**-మండలానికి 47 చొప్పున జిల్లాకు 1,450 గోకులం షెడ్లు**

**-పశసంవర్ధకశాఖ జిల్లా జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జి.పి.వెంకటస్వామి**

ఉరవకొండ, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త



విలేఖరులతో మాట్లాడుతున్న పశుసంవర్ధకశాఖ జిల్లా జాయింట్ డైరెక్టర్ జి.పి.వెంకటస్వామి

అక్టోబర్ 1వ తేదీ నుండి 15 వరకు జిల్లాలో గొర్రెలు, మేకల్లో నట్టల నివారణకు టీకాలు వేసే కార్యక్రమం కొనసాగుతుందని పశుసంవర్ధకశాఖ జిల్లా జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జి.వి.వెంకటస్వామి తెలిపారు. జిల్లాలో 27 లక్షల గొర్రెలు, మేకలు ఉండగా ఒక్క ఉరవకొండ డివిజన్‌లోనే 14.25 లక్షలు ఉన్నాయన్నారు. బుధవారం ఆయన ఉరవకొండ పట్టణంలోని పశుసంవర్ధకశాఖ డీడీ, ఏడీ కార్యాలయాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా జేడీ డాక్టర్ జి.పి.వెంకటస్వామి తనను కలిసిన విలేఖరులతో మాట్లాడుతూ జిల్లాలో గాలికుంట వ్యాధి నివారణ, బ్రూసాలసిస్ వ్యాధుల నివారణ కార్యక్రమంను 98శాతం పూర్తీ చేయడం జరిగిందన్నారు. పశు బీమాను రైతులు సద్వినియోగం చేసుకోవాలని 20 శాతం వాటాను లబ్దిదారులైన పాడి రైతులు చెల్లిస్తే 80శాతం ప్రభుత్వం చెల్లిస్తుందని బీమా కేవలం పాలిచ్చే పశువులకు మాత్రమే వర్తిస్తుందన్నారు. ఒక్కో పశువుకు 30వేల రూపాయల నుండి 1.2 లక్షల వరకు బీమా కట్టడం జరుగుతుందన్నారు. గోకులం షెడ్లను జిల్లాలో మండలానికి 47 చొప్పున 1,450 కేటాయించగా 370ను కలెక్టర్ మంజూరు చేశారన్నారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 2 పశువుల గొకులం షెడ్డుకు 1.15 లక్షలు, 4 పశువుల షెడ్డుకు 1.85 లక్షలు, 6 పశువుల షెడ్డుకు 2.3 లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులు 10శాతం వాటా చెల్లిస్తే ప్రభుత్వం 90శాతం చెల్లిస్తుందన్నారు. ఇందులో ఎస్సీ, ఎస్టీలకు 50శాతం, బీసీ, ఓసీలకు 50శాతం షెడ్లను కేటాయించడం జరిగిందని జేడీ వివరించారు. ఈ కార్యక్రమంలో పశుసంర్ధకశాఖ డిప్యూటీ డైరెక్టర్ జి.వెంకటేష్, అసిస్టెంట్ డైరెక్టర్ పి.పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

## హలుకూరులో పొలంపిలుస్తోంది కార్యక్రమం

అమరాపురం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త



కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, రైతులు

మండలంలోని హలుకూరు గ్రామంలో వ్యవసాయాధికారి మంజునాథ్ ఆధ్వర్యంలో పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వ్యవసాయంలో యాజమాన్య పద్దతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధిచంచవచ్చన్నారు. ఇందులో భాగంగా రైతులు సాగుచేసిన వేరుశనగ పంటలను పరిశీలించారు. ఈసందర్భంగా భూసారపరీక్షలు, పంట దిగుబడులు, చీడపీడల నివారణకు సంబంధించి అవగాహన కల్పించేందు ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. వ్యవసాయంలో నూతనసాంకేతికవిప్లవాన్ని తీసుకొచ్చేందుకు ఈకార్యక్రమాన్ని చేపట్టారన్నారు. రైతులకు ఎరువులు, మందులు రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో వుంటాయని వ్యవసాయాధికారి తెలిపారు. సిరికల్చర్ అధికారి వేణుగోపాల్ మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టిలకు మల్బరీ షెడ్లనిర్మాణానికి 90 శాతం సబ్సిడీ అందచేయడం జరుగుతుందన్నారు.మల్బరీసాగుకు ఎకరానికి 22వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. వెటర్నరీలో ప్రభుత్వం అందించే సంక్షేమపథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వెటర్నరీ అసిస్టెంట్ జ్యోస్నపేర్కొన్నారు. ఈకార్యక్రమంలో హలుకూరు టిడిపిఅధ్యక్షులు చెన్నబసప్ప, మాజీసర్పంచు ప్రకాష్,టిడిపినాయకుడుశ్రీనివాస్,ఏఇఇ అమర్నాథ రెడ్డి, సెరికల్చర్ అసిస్టెంట్ సౌమ్య, కావ్యవివేక్, ఈరన్న, పాల్గొన్నారు.

## నిర్దేశించిన గడువులోగా లబ్దిదారులు గృహ నిర్మాణాలు పూర్తీ చేసుకోవాలి

- మన ఇల్లు-మన గౌరవం కార్యక్రమంపై అధికారులకు అవగాహన సదస్సు - 28న హౌసింగ్ లేఅవుట్లలో లబ్దిదారులతో అవగాహన సదస్సులు

ఉరవకొండ, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఈఓఆర్‌డీ పి.చంద్రమౌళి. చిత్రంలో తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా, హౌసింగ్ డీఈఈ ఎం.హనుమప్ప, ఏఈ కె.అశ్వర్ధనారాయణ, ఎంఈఓ హెచ్.ఈశ్వరప్ప

నిర్ధేశించిన గడువులోగా లబ్దిదారులు గృహ నిర్మాణాలు పూర్తీ చేసుకునేలా వారికి అవగాహన కల్పించాలని ఈఓఆర్‌డీ పి.చంద్రమౌళి, తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా, హౌసింగ్ డీఈఈ ఎం.హనుమప్ప, ఏఈ కె.అశ్వర్ధ నారాయణ, ఎంఈఓ హెచ్.ఈశ్వరప్ప సూచించారు. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మన ఇల్లు-మన గౌరవం కార్యక్రమంపై లేఅవుట్స్ స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్ఓలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఎల్, ఆర్ఎల్, ఆర్‌సీ స్థాయిల్లో నిర్మాణంలో ఉన్న గృహాలు మార్చి 2025లోగా నిర్మాణాలు పూర్తీ చేసుకోవాల్సి ఉంటుందని, ఆర్ఎల్, ఆర్‌సీ స్థాయిలోని లబ్దిదారులు ఈ ఏడాది అక్టోబర్‌లోపు పూర్తీ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. గడువులోగా గృహ నిర్మాణాలు పూర్తీ చేసుకోకపోతే గృహనిర్మాణశాఖ నుండి ఇచ్చే సాయం నిలిపివేయడం జరుగుతుందన్నారు. ఈనెల 28న లేఅవుట్లలో గృహ లబ్దిదారులతో అవగాహన సదస్సులు నిర్వహించి గడువును వివరించాలని సూచించారు. అవగాహన సదస్సులకు స్థానిక ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు హాజరయ్యేలా చూడాలని సూచించారు.

## నిత్యవసరాలు పంపిణీ చేయకుండా అక్రమాలకు పాల్పడితే క్రిమినల్ చర్యలు

-రేషన్‌కార్డు లబ్దిదారులందరికీ తప్పకుండా నిత్యవసరాల పంపిణీ జరుగాలి-ఎఫ్‌పీ షాపు డీలర్లతో ప్రత్యేక సమావేశంలో తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా

ఉరవకొండ, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త



ఎఫ్‌పీ షాపు డీలర్లతో సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా

రేషన్‌కార్డు లబ్దిదారులకు నిత్యవసరాలు పంపిణీ చేయకుండా అక్రమాలకు పాల్పడితే ఎఫ్‌పీ షాపు డీలర్లపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని ఉరవకొండ తహశీల్దార్ ఎస్.మహ బూబ్‌బాషా స్పష్టం చేశారు. ఇదివరకటి తరహాలో 6ఏ కేసు నమోదు చేసి వదిలేయమని ఇప్పటికే మండలంలో ఇద్దరు డీలర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయించడం జరిగిందన్నారు. పట్టణంలోని మండల తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం ఆయన ఎఫ్‌పీ షాపు డీలర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా మాట్లాడుతూ మండలంలో ప్రతినెలా 90శాతం రేషన్‌కార్డులకు కూడా నిత్యవసరాలు పంపిణీ జరుగడంలేదన్నారు. కొద్దిమంది డీలర్లవద్ద ఉండాల్సిన స్టాక్ ఉండటం లేదన్నారు. ప్రతి డీలర్‌వద్ద ఉండాల్సిన స్టాక్ కచ్చితంగా ఉండాలని లేకుంటే ఆర్ఆర్ యాక్ట్ కింద రికవరీ చేస్తామన్నారు. పోర్టబులిటీ అమలులో ఉన్నందున రేషన్‌కార్డు లబ్దిదారులు వారికి కేటాయించిన ఎఫ్‌పీ షాపులోనే కాకుండా మరే ఇతర ఎఫ్‌పీ షాపుల్లోనైనా నిత్యవసరాలు తీసుకోవచ్చని వేయమని డీలర్లు చెప్పడానికి వీల్లేదన్నారు. అలా వేయమని ఎవరైనా చెబితే చర్యలు తప్పవని, మీ షాపుకు లబ్దిదారులు ఎక్కువ మంది వస్తారని అనుకుంటే వారికే అదనపు కేటాయింపులు ఇస్తామన్నారు. డీలర్లు బియ్యం, ఇతరత్రా నిత్యవసరాలను ఎంఎల్ఎస్ పాయింట్ నుండి ఎలక్ట్రానిక్ కాటాలో మాత్రమే కచ్చితమైన తూకం వేయించుకొని షాపులకు తరలించి అక్కడ కూడా రేషన్‌కార్డు లబ్దిదారులకు ఎలక్ట్రానిక్ కాటా యంత్రంలోనే తూకంవేసి పంపిణీ చేయాల్సి ఉంటుందన్నారు. ఉరవకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ రాష్ట్రానికి ఆర్థిక మంత్రిగా ఉన్నారని డీలర్లు చేసే పొరపాట్లు అక్రమాలవల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు రాకూడదన్నారు. అక్రమాలకు ఎవరు పాల్పడినా జాలి చూపే ప్రసక్తే లేదని తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా డీలర్లకు స్పష్టం చేశారు.

## శ్రీవారి లడ్డు ప్రసాదంపై రాజకీయ విమర్శలు చేయడం తగదు

**-27న పుంగనూరు నుండి 'తిరుమల పరిరక్షణ పాదయాత్ర'**

**-భారత చైతన్య యువజన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బెస్త పవన్‌కుమార్**

ఉరవకొండ, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త



విలేఖరులతో మాట్లాడుతున్న బెస్త పవన్‌కుమార్

తిరుమల వెంకటేశ్వరస్వామి లడ్డు ప్రసాదంపై రాజకీయ విమర్శలు చేయడం తగదని భారత చైతన్య యువజన పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బెస్త పవన్‌కుమార్ అన్నారు. బుధవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు ఆరాధ్య దైవంగా కొలుస్తున్న తిరుమల తిరుపతి వెంకటేశ్వరస్వామివారి ప్రతిష్ట దిగజార్చేలా స్వామివారి లడ్డు ప్రసాదంపై రాజకీయం చేస్తుండటం సరైంది కాదన్నారు. ప్రస్తుతం ఆవు, గేదె నెయ్యి బహిరంగ మార్కెట్‌లో 800 రూపాయలు ఉంటుందని అందరికీ తెలుసని అలాంటిది గత ప్రభుత్వం కేవలం 300 రూపాయలకు నాణ్యతలేని నెయ్యిను కొనగోలుకు చేయడంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. తిరుమలలో ఎలాంటి అపరాచాలు, తప్పులు జరుగకుండా పటిష్ట భద్రత, నిఘా ఏర్పాటు చేయాలన్నారు. భక్తుల మనోభావాలతో ముడిపడి ఉన్న శ్రీవారి లడ్డు ప్రసాదాన్ని నాణ్యతా ప్రమణాలకు అనుగుణంగా తయారు చేసి భక్తులు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వం, టీటీడీపై ఉందన్నారు. రాష్ట్రంలోని ప్రధాన ఆలయాల్లో లడ్డు, ఇతరత్రా ప్రసాదాల తయారీపై విచారణ జరిపించాలన్నారు. ఈనెల 27వ తేదీ 30 వరకు భారత యువజన చైతన్య పార్టీ వ్యవస్థాపకులు బోడే రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో పుంగనూరు నుండి తిరుమలకు తిరుమల పరిరక్షణ పాదయాత్ర జరుగుతోందని భక్తులెవరైనా పాల్గొనవచ్చున్నారు.

## రైలుకిందపడి వ్యక్తి ఆత్మహత్య

గుత్తి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

గుత్తి శివారు ప్రాంతంలోని తురకపల్లి రైల్వే బ్రిడ్జి సమీపంలో బుధవారం గోపాల్‌గౌడ్ (42) అనే వ్యక్తి రైలుకిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కొంతకాలంగా అతను భార్య సుమలతతో విభేదాలు వుండేవని ఇటీవల అతను మనస్పర్థల కారణంగా ఆమెపై దాడికి పాల్పడ్డాడు. ఈ వ్యవహారంపై అతనిపై పోలీసు కేసు నమోదైంది. దీంతో మనస్థాపానికి గురైన అతడు ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు తెలిసింది. మృతునికి ఇద్దరు సంతానం వున్నారు. ఈ సంఘటనపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## జగనన్న ఇళ్లకు బిల్లులు ఇస్తాం...ఇళ్లు పూర్తిచేయండి

**- వచ్చే ఏడాది మార్చిలోపు పెండింగ్ నిర్మాణాలు పూర్తికావాలి**

**- ఈ నెల 28న వెలుగు కార్యాలయంలో ప్రత్యేక సమావేశం - ఎంపిడిఒ**



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఒ

గోరంట్ల, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా జగనన్న లేఅవుట్లలో అర్ధాంతరంగా ఆగిపోయిన ఇళ్ల నిర్మాణాలను వచ్చే ఏడాది మార్చిలోపు పూర్తి చేసుకుంటే ప్రభుత్వం బిల్లులు మంజూరు చేస్తుందని ఎంపిడిఒ రఘునాథ్‌గుప్తా తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ కార్యాలయంలో బుధవారం హౌసింగ్ ఎఇ గణేష్‌తో పాటు ఆ శాఖ సిబ్బందితో మన ఇల్లు మనకు మన గౌరవం కార్యక్రమంలో భాగంగా ఎంపిడిఒ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 8జగనన్న లేఅవుట్లలో భాగంగా గోరంట్ల పట్టణ సమీపంలోని జీనంవాండ్లపల్లి వద్ద వున్న 4వ లేఅవుట్లు, తిప్పరాసుపల్లి సమీపంలోని 1 లేఅవుట్, మల్లాపల్లి, గౌనివారిపల్లి లేఅవుట్లలో 1185 ఇళ్లు మంజూరయ్యాయని అందలో 63 ఇళ్లు వివిధ దశలో నిర్మాణాలు ఆగిపోయాయన్నారు. మన ఇళ్లు తన గౌరవం కార్యక్రమంలో భాగంగా బిల్లులు మంజూరు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా వుందన్నారు. పెండింగ్‌లో వున్న ఇళ్లను లబ్దిదారులు పూర్తి చేసుకుని బిల్లులు పెడితే తప్పకుండా మంజూరవుతాయని ఆయన తెలిపారు. ఈ నెల 28వతేదీన వెలుగు కార్యాలయంలో అర్హులైన లబ్దిదారులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశానికి లబ్దిదారులు హాజరు కావాలని హౌసింగ్ ఎఇ గణేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణశాఖ సిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## సంక్షోభం నుండి సంక్షేమంలోకి వచ్చాము

-ఆదర్శ రైతు గంగాధర్‌రెడ్డి ఆధ్వర్యంలో రాగిమేకలపల్లిలో ఇది మంచి ప్రభుత్వం

గోరంట్ల, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త



ఇంటింటా ప్రచారంలో టిడిపి నాయకులు

గత వైసిపి పాలనలో రాష్ట్రం అప్పులపాలైందని ప్రస్తుతం కూటమి ప్రభుత్వ పాలనలో ఆ కష్టాల నుండి గట్టెక్కుతూ ఆనందం వైపు ముందుకు సాగుతున్నామని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆదర్శ రైతు రాగిమేకలపల్లి గంగాధర్‌రెడ్డి పిలుపునిచ్చారు. గ్రామంలో బుధవారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామవీధుల్లో ప్రభుత్వం ముద్రించిన కరపత్రాలను పంచుతూ స్టిక్కర్లను అంటిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పవన్, తిరుపాల్‌నాయక్, జయచంద్ర, ప్రసాద్‌నాయక్, సచివాలయం సిబ్బంది, చైతన్య, జయశ్రీ, నవీన్‌లతో పాటు గ్రామస్తులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోరంట్ల సాహితీ సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో 28న అవగాహన సదస్సు

గోరంట్ల, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త



నిర్వాహకుల ఫోటో

గోరంట్ల సాహితీ సాంస్కృతి వేదిక ఆధ్వర్యంలో 28వతేదీ శనివారం ఎస్‌పిబిఎం డిగ్రీ కళాశాలలో సాహిత్యం సాంస్కృతిక వేదిక రంగాలపై విద్యార్థిని విద్యార్థులకు అనుభవజ్ఞులైన వారిచే సూచనలు అభిప్రాయాలు తెలియపరిచే అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఇందులో సాహిత్యంపై సాంస్కృతిక రంగంపైన వారికి అవగాహన కల్పించడం రాయటానికి ప్రోత్సహించడం జరుగుతుందని సాహితి సాంస్కృతిక వేదిక నిర్వాహకులు రచయిత నరెద్దుల రాజారెడ్డి, ప్రధానోపాధ్యాయులు దేవాంగం జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి సాహిత్యం సాంస్కృతిక రంగాలపై అభిలాష వున్న వారు పాల్గొనవచ్చని వారు తెలిపారు.

## విద్యార్థులకు ఉచిత కంటిపరీక్షలు

గుంతకల్లు, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న లయన్ దినేష్

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రాము ఐ కేర్ వారి సౌజన్యంతో బుధవారం వజ్రకరూరు గ్రామంలోని బిసి బాలుర వసతి గృహంలో దాదాపు 160 మంది విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఇందులో 8 మందికి కంటి అద్దాలు అవసరం కాగా రాము ఐ కేర్ ఆసుపత్రి యజమాని లయన్ దినేష్ ఉచితంగా అద్దాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చక్కా జగన్‌మోహన్ మాట్లాడుతూ అంధత్వ నిర్మూలనే లక్ష్యంగా లయన్స్‌క్లబ్ పనిచేస్తోందని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో లయన్‌కృష్ణ, పవన్‌రాజ్, వార్డెన్ శ్రీనివాసులు, పాల్గొన్నారు.

## ఘనంగా పండిట్‌దీన్‌దయాల్ జయంతి వేడుకలు

గుంతకల్లు, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త



నివాళులు అర్పిస్తున్న బిజెపి నాయకులు

మానవతావాదం సిద్ధాంతకర్త పండిట్‌దీన్‌దయాల్ జయంతి వేడుకలను స్థానిక ఇల్లూరి లక్ష్మినారాయణ భవనంలో బుధవారం బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వాల సంక్షేమఫలాలు చివరివ్యక్తివరకు అందాలని ఆయనతన సిద్ధాంతాన్ని ప్రతిపాదించారని గుర్తుచేశారు. అంతకుముందు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణాధ్యక్షులు వడ్డే రమేష్, నాయకులు బండారు కృష్ణమూర్తి, గుర్రం సూర్యనారాయణ, విజయలక్ష్మి, వెంకటరాఘవ, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే, మాజీ ఎంఎల్‌సి రాక

అమరాపురం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

మండలంలోని మద్దనకుంట గ్రామంలో గురువారం మొక్కలు నాటే కార్యక్రమంతో పాటు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా తమ్మడేపల్లి పంచాయతీ నాగోనపల్లి గ్రామానికి మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, హిందూపురం ఎంపి పార్థసారధి, మాజీ ఎంఎల్‌సి గుండుమల తిప్పేస్వామిలు హాజరుకానున్నట్లు టిడిపి మండల కన్వీనర్ గణేష్, ఎస్‌సి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు జయకుమార్, యువనాయకుడు నాగోనపల్లి మంజునాథ్‌లు తెలిపారు. కావునా మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## ప్లాస్టిక్ వినియోగిస్తే కఠిన చర్యలు

**-కమీషనర్ జబ్బార్‌మియా**

గుత్తి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త



కమీషనర్ తనిఖీలు చేస్తున్న దృశ్యం

గుత్తి మున్సిపల్ పరిధిలో దుకాణదారులు ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే కఠిన చర్యలు తప్పవని కమీషనర్ జబ్బార్‌మియా హెచ్చరించారు. బుధవారం ఆయన పలు దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్టీసి బస్టాండ్ వద్ద ఓ దుకాణాన్ని తనిఖీ చేసి 15 వేల రూపాయల జరిమానా విధిస్తూ షాపును సీజ్ చేశారు. మరో దుకాణదారునికి 5 వేల రూపాయల జరిమానా విధించారు. ప్రజారోగ్యం దృష్ట్యాం ప్రభుత్వం ప్లాస్టిక్ నిషేదించిందని వాటిని ఎవరూ వినియోగించరాదని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాష, హెల్త్ అసిస్టెంట్ నెట్టికల్లు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ కౌన్సిలర్ సూరి మృతి

గుత్తి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త



మృతి చెందిన సూరి (ఫైల్‌ఫోటో)

గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని 2వవార్డు మాజీ కౌన్సిలర్ ఫుట్‌బాల్ సూరి (50) బుధవారం తెల్లవారుజాము గుండెపోటుతో మృతి చెందారు. తను అస్వస్థతకు గురికాగానే చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. ఆయన మృతి పట్ల గుత్తి ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణ, టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకటశివుడుయాదవ్, పట్టణ కన్వీనర్ ఎంకె చౌదరి, మండల కన్వీనర్ బద్రివలి, ఎస్‌సి సెల్ రాష్ట్ర కార్యదర్శి దిల్‌కాశీనా, మాజీ సర్పంచు హుసేన్‌పీరాలు తమ ప్రగాఢసానుభూతి తెలిపారు. అదేవిధంగా మాజీ ఎఎంసి చైర్మన్ శ్రీనివాసయాదవ్, టిడిపి ఆర్ఎస్ కార్యదర్శి రాజా, అబ్దుల్‌వహాబ్, సుధాకర్‌నాయుడు, బోర్‌వెల్ నాగరాజు, నరేంద్రచౌదరి, వేణుగోపాల్, సూరి, తదితరులు తు సంతాపం తెలిపారు. టిడిపి అభివృద్ధికి ఆయన చేసిన కృషిని వారు కొనియాడారు.

## కాలనీ రస్తా పునరుద్దరించాలని ధర్నా

గుత్తి, సెప్టెంబర్ 25 ప్రభాతవర్త



ధర్నా చేస్తున్న దృశ్యం

గుత్తి ఆర్ఎస్ రోడ్డు నుండి నూరసింగనపల్లి కాలనీ, చెర్నేపల్లి ప్రాంతాలకు వెళ్లే రస్తాను పునరుద్దరించాలని బుధవారం సదరు స్థలం వద్ద ప్రజలు ధర్నా నిర్వహించారు. సర్వేనెంబర్ 537డిలో బండి రస్తా వుండేదని ప్రస్తుతం ఆ రస్తాను ఆక్రమించి కంచె వేశారని వారు ఆరోపించారు. స్వార్థ ప్రయోజనాల కోసం రస్తాను మూసివేశారని వారు విమర్శిస్తూ పునరుద్దరించాలని కోరుతూ అధికారులకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో గోవిందు, రమణ, తిరుమలేష్, ప్రసాద్, నాగయ్య, ఖాజా, ప్రసాద్, అబ్దుల్, తదితరులు పాల్గొన్నారు.

## వేల్పుమడుగులో పొలం పిలుస్తోంది

విడపనకల్లు, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త



కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, రైతులు

మండలంలోని వేల్పుమడుగులో బుధవారం పిలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా కంది, మిరప, వేరుశనగ ఇతర పంటలను పరిశీలించి యాజమాన్యపద్దతులను తెలియచేశారు. ప్రత్యామ్నాయ పంట అయిన శనగ పంపిణీకి సంబంధించి పలు విషయాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి పెన్నయ్య, వ్యవసాయ విస్తరణ అధికారి రాఘవేంద్ర, సర్పంచులు తిప్పారెడ్డి, కరణం ఆశాలత, గ్రామ రైతులు, గ్రామ వ్యవసాయ సహాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయికి క్రీడాపోటీలకు ఎంపికైన కెజిబివి విద్యార్థులు

అమరాపురం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త



జిల్లా స్థాయికి ఎంపికైన జెజిబివి పాఠశాల విద్యార్థులు

అమరాపురం కెజిబివి పాఠశాల నుండి జిల్లా స్థాయి వివిధ పోటీలకు 27 మంది విద్యార్థినిలు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ శోభారాణి, పిఇటి సబిహ తెలిపారు. ప్రభుత్వం ఎస్‌జిఎఫ్-1 కింద ఈ నెల 12న హేమావతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో మండల స్థాయి వివిధ క్రీడా పోటీలను నిర్వహించినట్లు ఇందులో 35 మంది మండల స్థాయికి ఎంపికైనట్లు పేర్కొన్నారు. మండశిర పట్టణంలో మంగళవారం జరిగిన నియోజకవర్గస్థాయి పోటీల్లో పాల్గొని మంచి ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఇందులో ఖోఖో, కబడ్డీ, రన్నింగ్‌రేస్, చెస్, లాంగ్‌జంప్, తదితర పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రిన్సిపాల్, పిఇటి, ఉపాధ్యాయులు అభినందించారు. జిల్లా స్థాయిలో కూడా మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎంపిక కావాలని వారు అభినందించారు.

## వలసలో రైతులకు ఉలవలు పంపిణీ



ఉలవలు పంపిణీ చేస్తున్న దృశ్యం

అమరాపురం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

మండలంలోని వలస గ్రామంలోని సచివాలయంలో టిడిపి మండల కన్వీనర్ గణేష్ సమక్షంలో ఉలవలు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఖరీఫ్‌లో వేరుశనగ పంట సాగుచేయని రైతులకు ప్రత్యామ్నాయంగా ఉలవలను ప్రభుత్వం సబ్సిడీతో పంపిణీ చేయడం జరిగిందన్నారు. వ్యవసాయ కార్యాలయంలో పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులుక ఉలవలు అందచేశారు. మండలానికి మొత్తం 400 క్వింటాళ్లు రావడంతో మండల వ్యాప్తంగా అన్ని సచివాలయాల ద్వారా రైతులకు ఉలవలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ మండల కన్వీనర్ శివరుద్రప్ప, మాజీ సర్పంచు చంద్రశేఖర్‌గౌడ్, నాగరాజు, టిడిపి నాయకులు, రైతులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

09ATP27_09ATP27.qxd 25-09-2024 PM 11:42 Page 1






## కెసి.వేణుగోపాల్‌కు ఉత్తమ ప్రజాప్రతినిధి అవార్డును పంపిణి చేసిన కర్ణాటక సిఎం సిద్ధరామయ్య

బెంగళూరు,సెప్టెంబర్ 25,ప్రభాతవార్త ప్రతినిధి


కాంగ్రెస్ ఎంపీ కెసి వేణుగోపాల్‌కు అవార్డును ప్రదానం చేస్తున్న కర్ణాటక సిఎం.

అఖిలభారత కాంగ్రెస్ కమిటి ప్రధానకార్యదర్శి కేరళ ఎంపీ కెసి.వేణుగోపాల్‌కు కేరళలోని ఆర్యధన్ మెంమెరియల్ ట్రస్టు ప్రకటించిన ఉత్తమ ప్రజాప్రతి నిధి అవార్డును కర్ణాటక సిఎం సిద్ద రామయ్య బుధ వారం నీలంబూరులో పంపిణీచేశారు.పార్లమెంటు పబ్లిక్ అక్కౌంట్స్ కమిటి చైర్మన్‌గా ఉత్తమ సేవలందిస్తునందుకు కెసి వేణుగోపాల్‌కు ఆర్యధన్ ట్రస్టు అవార్డుకు ఎంపిక చేసింది.దేశంలో ప్రజాస్వామ్యం రక్షణ కోసం మడమతిప్పకుండా పోరాటం చేస్తున్న కెసి.వేణుగోపాల్ దేశానికి ఆస్తి అని సిఎం చెప్పారు.కార్యక్రమంలో కేరళ అసెంబ్లీ ప్రతిపక్ష నాయకుడు వి.డి.సతీశన్,ఎంపీలు కుంజలికుట్టి ,అబ్దుల్ సమద్,మహమద్‌హముల్లా సయ్యద్ తదితరులు పాల్గోన్నారు.

## విజయనగరజిల్లాలో బోల్తా కొట్టిన ఆర్టీసి

### - ప్రయాణీకులను కాపాడిన రైతులు

హగరిబొమ్మనహల్లి (విజయనగరజిల్లా ),సెప్టెంబర్ 25,ప్రభాతవార్త ప్రతినిధి


హగరిబొమ్మనహల్లి వద్ద బోల్తాకొట్టిన ఆర్టీసి బస్సు.

విజయనగర జిల్లా హగరిబొమ్మనహల్లి తాలూకా కేంద్రం సమీపంలోని మాలవి క్రాస్ వద్ద బుధవారం ఉదయం హొసపేట శివమొగ్గ ఆర్టీసి బస్సు మరో బస్సును ఓవర్‌టేక్ చేసే సమయంలో అదుపు తప్పి రోడ్డుపక్కన గుంతలో బోల్తా కొట్టింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు హొసపేట నుంచి బయలుదేరి హగరిబొమ్మనహల్లి సమీపంలో వెళుతున్న ఆర్టీసి బస్సు తన ముందున్నమరో బస్సును తప్పించబోయి ప్రమాదానికి గురైంది.హఠాత్తుగా బస్సు బోల్తా కొట్టడంతో బస్సులోని 45మంది ప్రయాణీకులు జోరుగా రక్షించమని కేకలు వేయటంతో సమీపంలోని పొలాల్లో ఉన్న రైతులు పరుగెత్తుకుంటూ వచ్చి బస్సుప్రయాణీకులను సురక్షితంగా రక్షించారు.బస్సు అజాగ్రత్త వలన ప్రమాదం సంభవించిందని పోలీసులు చెప్పారు.ఆతరువాత ప్రయాణీకులు మరో బస్సులో తరలివెళ్లారు.

## శిరూరు గంగావళి నదిలో కేరళ టింబరు లారీ డ్రయివర్ మృతదేహం లభ్యం

శిరూరు ( ఉత్తరకన్నడ జిల్లా),సెప్టెంబర్ 25,ప్రభాతవార్త ప్రతినిధి


గంగావళి నదిలో బయట పడిన కేరళ లారీ డ్రయివర్ అర్జున్ (ఫైల్‌ఫోటో)

గత ఆగస్టు నెలలో మంగళూరు ముంబాయి జాతీయరహదారిలో శిరూరు వద్ద సంభవించిన మట్టిపర్వతం కూలిన ప్రమాదంలో పత్తాలేకుండా నదిలో కొట్టుకుపోయిన కేరళ టింబర్ లారీ డ్రయివర్ అర్జున్ మృతదేహాన్ని అంకోలా పోలీసులు బుధవారం గుర్తించారు.నది ప్రవాహం తగ్గుముఖం పట్టడంతో గంగావళి నదిలో డ్రెడ్జర్ ద్వారా ఇసుకను బయటకు తోడిస్తున్న జిల్లా యంత్రాంగం ఇవాళ కేరళ టింబర్ లారీ ముందుభాగాన్ని గుర్తించి బయటకు తీసే ప్రయత్నం చేశారు.లారీ కేబిన్‌లో ఉన్న డ్రయివర్ మృత దేహాన్ని కనుగొంది.బాగా కుళ్లిపోయి రెండుముక్కలుగా విడిపడిన అర్జున్ మృత దేహాన్ని నదిలోని లోతైన ఇసుకమేట నుంచి బయటకు తీశారు.ఈ డ్రయివర్ ఆచూకి కనుగొనాలని కేరళ సర్కారు కూడా కర్ణాటక సర్కారుకు మనవి చేయటంతో దాదాపు 71రోజుల తరువాత లారీ డ్రయివర్ మృత దేహాన్ని నది నుంచి బయటకు తీశారు.

## బెళగావి జిల్లాలో ఏట్లో కొట్టుకుపోతున్న అన్న చెల్లెలను రక్షించిన గ్రామస్తులు

బెళగావి,సెప్టెంబర్ 25,ప్రభాతవార్త ప్రతినిధి

బెళగావి జిల్లా సవదత్తి తాలూకాలో బుధవారం మోటారుసైకిలుపైన ఏరు దాటాలని ప్రయత్నించిన అన్నాచెల్లెళ్లు ఏట్లో కొట్టుకుపోవటంతో సమీపంలోని గ్రామస్తులు వారిని రెస్క్యూచేసి రక్షించారు.పోలీసులు తెలిపిన వివరాల మేరకు సవదత్తి తాలూకా చిక్కవీర సార అనే గ్రామంలో జోరుగా ప్రవహిస్తున్న ఏరును లెక్కించకుండా బీరబల్,నింగవ్వ అనే అన్నాచెల్లెళ్లు మోటారుసైకిల్‌పైన ఏరు దాటే ప్రయత్నం చేసి ప్రమాదంలో చిక్కుకున్నారు.మోటారుసైకిల్ ఏట్లో కొట్టుకుపోతుంటే సహాయం కోసం కేకలు వేసిన ఈ అన్నా చెల్లెళ్లను సదరు గ్రామస్తులు రక్షించి ఒడ్డుకు చేర్చారు.

## సిద్దరామయ్యపైన ముడా కేసు తనిఖీ తీర్పును నిరసిస్తూ నగరంలో శోషితసముదాయాల వేదిక ఆందోళన

బెంగళూరు,సెప్టెంబర్ 25,ప్రభాతవార్త ప్రతినిధి

కర్ణాటకలో పేదల కోసం పనిచేస్తున్న సిద్దరామయ్యను గద్దెనుంచి దింపాలన్న బిజెపి జెడిఎస్ పార్టీల కుట్రను ఖండిస్తూ నగరంలో బుధవారం సాయంత్రం కర్ణాటక శోషిత సముదాయాల వేదిక నిరసన ఆందోళన నిర్వహించింది.స్వాతంత్ర్య ఉద్యానవనం వద్ద వేదిక కు చెందిన కార్యకర్తలు బిజెపి జెడిఎస్ పార్టీలనాయకులకు వ్యతిరేకంగా నినాదాలు ఇచ్చారు.వేదిక అధ్యక్షుడు మావళ్లి శంకర్ మాట్లాడుతూ హైకోర్టు తీర్పు ఖండిస్తూ సిఎంగా సిద్దరామయ్య కొనసాగాలని ఎట్టి పరిస్థితుల్లోను రాజీనామా చేయకూడదని డిమాండ్ చేశారు.పేదలపెన్నిది సిద్దరామయ్యకు తామంతా మద్దతు ఇస్తామన్నారు. కర్ణాటకలో పేదల ధ్వనిగా ఉన్న సిద్దరామయ్యను గద్దె నుంచి దింపేందుకు కొందరు పెద్దస్థాయిలో కుట్రపన్నారని ఆరోపించారు.సిద్దరామయ్యకు తాము ఎట్టి పరిస్థితుల్లోను కోల్పోయే ప్రశ్నే లేదన్నారు.దళితులు పేదలు మహిళల యువకుల మద్దతు సిద్దరామయ్యకు ఉందని చెప్పారు.ముడా కేసు ఒక రాజకీయ కుట్ర అని ఆరోపించారు.సిద్దరామయ్య రాజీనామా చేయకూడదని ఆయన సిఎంగా కొనసాగాలని తామంతా కోరుతున్నట్లు చెప్పారు.

## కర్ణాటకలో సర్కారు పాఠశాల విద్యార్థులకు ఉచితంగా కోడిగుడ్డు ఆహారంతో ఇస్తున్న విద్యాశాఖ - మధుబంగారప్ప

యాదగిరి,సెప్టెంబర్ 25,ప్రభాతవార్త ప్రతినిధి


బాలలకు పౌష్టిక ఆహారం పంపిణీ చేస్తున్న విద్యాశాఖ మంత్రి మధు బంగారప్ప.

కర్ణాటకలో నేటి నుంచి అన్ని సర్కారు ప్రాథమిక హైస్కూళ్లలో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో కోడిగుడ్డు వారం రోజులు ఇచ్చేందుకు సర్కారు కార్యక్రమాన్ని ప్రారంభించింది. కళ్యాణ కర్ణాటక ప్రాంతంలోని యాదగిరి జిల్లా యాదగిరి తాలూకా అరకెరె ప్రభుత్వ హైస్కూల్‌లో విద్యాశాఖ మంత్రి మధు బంగారప్ప కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఇకమీదట వారంలో ఆరురోజులపాటు స్కూలు పిల్లలకు మధ్యాహ్నం భోజనంలో కోడిగుడ్డును కూడా పంపిణీ చేస్తామని చెప్పారు.బెంగళూరులోని అజీంప్రేమ్‌జి ట్రస్ట్ ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున ఆర్థిక సాయం అందించిందని మంత్రి చెప్పారు.1500కోట్ల రూపాయలను అజీం ప్రేమ్‌జీ ఫౌండేషన్ సాయం అందించిందన్నారు.సభలో ఫౌండేషన్ అధికారులు రుద్రేష్ యాదగిరి జిల్లా ఇంఛార్జ్ మంత్రి శరణ బసవనగౌడ దర్శనాపూర్ గురుమిట్కల్ ఎంఎల్ఎ శరణ కందకూరు తదితరులు పాల్గోన్నారు.

## కోలారు పట్టణంలో సంచలనం సృష్టించిన ఖాళీ సూట్‌కేస్

కోలారు,సెప్టెంబర్ 25,ప్రభాతవార్త ప్రతినిధి

కోలారు పట్టణంలో బుధవారం రోడ్డుపక్కన పడేసిన ఒక సూట్‌కేసు భారీ చర్చకు కారణమై ప్రజలను భయకంపితులను చేసింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు కోలారు మెయిన్‌రోడ్డులో ఇవాళ మధ్యాహ్నం ఒక సూట్‌కేసు పడి ఉండటాన్ని చూసిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు.కోడ్‌లో ఉన్న సదరు సూటుకేసును తెరిచేందుకు పోలీసులు విఫలప్రయత్నం చేశారు.తరువాత బాంబ్ స్క్వాడ్ వచ్చి సూటుకేసును కాల్చివేసి ఒపెన్ చేయటంతో సూటుకేసులో ఎలాంటి వస్తువులు కనిపించలేదు.దీంతో అక్కడి స్థానికులు హమ్మయ్య అంటూ ఊపిరి పీల్చుకున్నారు. ఏదేని దుండగుడు ఈ సూటుకేసును దారిపక్కన పడేపి పరారై ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు.

## సిద్దరామయ్య సిఎం పదవీకి రాజీనామా చేయాల్సిందే

### - విజయేంద్ర డిమాండ్

బెంగళూరు,సెప్టెంబర్ 25,ప్రభాతవార్త ప్రతినిధి

కేవలం రెండురోజుల్లో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య గురించి వేర్వేరు న్యాయస్థానాలు విచారణకు ఆదేశించటంతో ఇకనైనా సిఎం పదవీకి ఆయన రాజీనామా చేసి గౌరవయుతంగా సిఎం పదవీ నుంచి వైదొలగాలని బిజెపి అధ్యక్షుడు విజయేంద్ర డిమాండ్ చేశారు.ఆయన బుధవారం ఈమేరకు బెంగళూరులో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ముడా కేసులో సిఎం సిద్దరామయ్య అక్రమాలకు పాల్పడ్డారని హైకోర్టు మరియు జనప్రతినిధుల కోర్టు అభిప్రాయపడి దర్యాప్తునకు ఆదేశించాయి.ఈ తీర్పులకు అనుగుణంగా సిఎం వెంటనే తన పదవీకు రాజీనామా చేయాలని కోరారు.సిఎం రాజీనామా చేసేవరకు తమ రాజకీయ పోరాటం ఆగదని విజయేంద్ర స్పష్టీకరించారు.

## ముడాకేసులో సిఎంపైన దర్యాప్తునకు లోకాయుక్తకు ఆదేశించిన జనప్రతినిధుల కోర్టు

బెంగళూరు,సెప్టెంబర్ 25,ప్రభాతవార్త ప్రతినిధి

ముడాకేసులో సిఎంపైన దర్యాప్తు జరపాలని బుధవారం బెంగళూరు జనప్రతినిధుల కోర్టు లోకాయుక్త పోలీసులను ఆదేశించింది.మైసూరుకు చెందిన సామాజిక కార్యకర్త స్నేహమయి కృష్ణ దాఖలుచేసిన కేసు పట్ల బెంగళూరు జనప్రతినిధుల కోర్టు జడ్జి సంతోష్ గజానన భట్ సిఎంపై దర్యాప్తు జరపాలని లోకాయుక్తను ఆదేశించారు.దీంతో సిద్దరామయ్యపై మైసూరులో దాఖలైన కేసును మైసూరు లోకాయుక్త పోలీసులు దర్యాప్తు చేస్తారు.భారతీయశిక్షా స్మృతి 156(3) సెక్షన్ కింద దర్యాప్తు జరపాలని న్యాయమూర్తి ఆదేశించారు.లోకాయుక్త పోలీసులు మూడునెలల్లో దర్యాప్తు చేసి కోర్టుకు నివేదిక సమర్పించాలని ఆదేశించారు.కాగా జనప్రతినిధుల కోర్టు ఆదేశాల గురించి సిఎం స్పందిస్తూ బహుశా మైసూరు లోకాయుక్త పోలీసుస్టేషన్‌లో కేసు పెట్టడంతో మైసూరులో దర్యాప్తు చేస్తారని అన్నారు.తాను విచారణను ఎదిరిస్తానని సిఎం చెప్పారు.

## పెంచిన నిత్యావసర ధరలను తగ్గించాలి... సిపిఐ

రాయదుర్గం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:


సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సంజీవప్ప.

ఆంధ్ర రాష్ట్ర ప్రజలను ఆదుకోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని, రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు పెంచిన ధరలను నియంత్రిస్తామని చెప్పి ప్రజలను మోసం చేసిందని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి. సంజీవప్ప పేర్కొన్నారు. బుధవారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కొట్రేష్ అధ్యక్షతన నియోజకవర్గం కార్యవర్గ సమావేశానికి ఆయనతోపాటు సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి ఎం నాగార్జున ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పేద ప్రజలకు నిత్యవసర ధరలను అందుబాటులోకి తెస్తామని, పెంచిన వంట గ్యాస్ ధరలను తగ్గించాలని, పెట్రోల్ డిజిల్ ధరలను తగ్గిస్తామని చెప్పిన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిగా విస్మరించిందని అసహనం వ్యక్తం చేశారు. ఇక నుంచి ప్రతి నియోజకవర్గంలో ప్రతి శాఖలో ఉన్నటువంటి గ్రామాలో గ్రామస్థాయి సమస్యలను తెలుసుకొని పల్లెనిద్ర చేడుతామని, భారత కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంకై పార్టీ ప్రజా సంఘాల నిర్మాణంను భలోపేతం చేయాలని ఎపార్టీ కార్యకర్తలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దుర్గన్న, గుమ్మఘట్ట మండల కార్యదర్శి తిప్పేస్వామి, ఏపి రైతు సంఘం తాలుకా అధ్యక్షుడు నరసింహులు, ఏపి మహిళా సమైఖ్య నాయకురాలు పార్వతి, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు ఆంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలు అతీక్రమిస్తున్న ఏవీఆర్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

### -పాఠశాల ముందు ధర్నా నిర్వహించిన ఏఐఎస్ఎఫ్

ఉరవకొండ, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

ప్రభుత్వ నిబంధనలను అతీక్రమిస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వేలాది రూపాయలు వసూళు చేస్తున్న ఏవీఆర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం వారు పాఠశాల ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్బంగా విద్యార్థి సమాఖ్య జిల్లా సహాయ కార్యదర్శి బి.చందు, కార్యవర్గ సభ్యుడు ఎస్.ఎం.హారుల్ రషీద్ మాట్లాడుతూ వేలాది రూపాయలు వసూళూ చేస్తున్నా విద్యార్థులు ఆడుకోవడానికి క్రీడామైదానం, పాఠశాల చుట్టూ ప్రహరిగోడ కూడా లేదన్నారు. గతంలో పాఠశాలకు చెందిన ఫిట్‌నెస్‌లేని బస్సు షేక్షానుపల్లివద్ద ప్రమాదానికి గురైందని అయితే ఆ ప్రమాదంలో విద్యార్థులు గాయాలతో బయట పడ్డారన్నారు. పాఠశాలపై చర్యలు తీసుకోవాలని లేకుంటే ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామంటూ ధర్నా అనంతరం మండల విద్యాధికారి హెచ్.ఈశ్వరప్పకు వినతిపత్రం అందజేశారు.

## మండల వ్యాప్తంగా జనవిజ్ఞాన వేదిక చకిముకి టాలెంట్ టెస్టు

బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 25 ప్రభాతవార్త,


విధ్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మండల వ్యాప్తంగా జడ్‌పిహెచ్ పాఠశాలలో మండల వ్యాప్తంగా జనవిజ్ఞాన వేదిక చకిముకి టాలెంట్ టెస్టును జనవిజ్ఞాన వేదిక మండల అధ్యక్షుడు చన్నమల్ల అధ్యక్షతన నిర్వహించారు. విధ్యార్థుల ప్రతిభను వెలికితీసి వారిని ఉన్నత చదువులకు తీసుకెళ్ళడమే మా జనవిజ్ఞాన వేదిక ముఖ్య ఉద్దేశం అని చన్నమల్ల అన్నారు.అనంతరం వేపులపర్తి హెడ్‌మాస్టర్ రోషన్‌బాష మాట్లాడుతు విధ్యార్థులకు విధ్యను అభ్యసించడమేకాదు విధ్యార్థులు అప్పుడప్పుడు ఇలాంటి టెస్టుల్లో పాల్గోని వారి టాలెంట్‌ను పరిక్షించుకోవడం ఎంతో అవసరమని అన్నారు.అనంతరం చకిముకి టెస్టు కార్యక్రమంలో భాగంగా సెలెక్ట్ అయిన విధ్యార్థులకు మండలస్థాయి టెస్ట్ అక్టోబర్ 01తేదీన నిర్వహిస్తామని అన్నారు.

## హాస్పెటల్‌లో ఘనంగా పార్మసిస్టు దినోత్సవం

బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 25 ప్రభాతవార్త,


ఫార్మసిస్టు దినోత్సవం జరుపుకొంటున్న దృశ్యం

మండల కేంద్రం లోని ప్రాథమిక అరోగ్యకేంద్రంలో భుధవారం హాస్పెటల్ సిబ్బంది ఘనంగా పార్మసిస్టు దినోత్సవంను ఘనంగా జరువుకొన్నారు. ఫార్మసిస్టు అయిన మహేష్‌ను యంయల్ హెచ్‌పీలు, ఏయన్ యంలు, హాస్పెటల్ సిబ్బంది పుష్పగుచ్ఛంతో సత్కరించిన అనంతరం కేక్ కట్‌చేశారు.అనంతరం ఎయన్‌యంలు డాక్టర్ అల్తాఫ్‌కు వినతీపత్రం అందించి తమ సమస్యలు తీర్చడానికి కృషిచేసేలా ఉన్నతాదికారులకు తమ వినతీ పత్రం పంపాలని కోరారు.

## అక్టోబర్ 3 నుంచి ఉరగాద్రి చౌడేశ్వరి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు

### - కరపత్రాలు విడుదల చేసిన ఆలయ ధర్మకర్త, సభ్యులు

ఉరవకొండ, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త


శరన్నవరాత్రుల కరపత్రాలు విడుదల చేస్తున్న దృశ్యం

పట్టణంలోని ప్రసిద్ధ ఉరగాద్రి చౌడేశ్వరి దేవి ఆలయంలో స్వస్తిశ్రీ క్రోదినామ సంవత్సరం ఆశ్వీయుజ శుద్ద పాడ్యమి అక్టోబర్ 3వ తేదీ నుండి దశమి 12వ తేదీ వరకు దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు జరుగుతాయని ఆలయ ధర్మకర్త కొత్త శరత్ తెలిపారు. బుధవారం సాయంత్రం స్థానిక ఆలయంలో ఆయన కమిటీ సభ్యులతో కలిసి ఉత్సవాల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్బంగా కొత్త శరత్ మాట్లాడుతూ 3వ తేదీన శుద్ధ పాడ్యమి గురువారం అమ్మవారు బాలా త్రిపుర సుందరిదేవిగా, 4న విధియ శుక్రవారం గాయత్రీ దేవిగా, 5న తదియ శనివారం అన్నపూర్ణదేవిగా, 6న చవితి ఆదివారం లలితా త్రిపుర సుందరీదేవిగా, 7న పంచమి సోమవారం మహా చండీదేవిగా, 8న పంచమి, షష్టి మంగళవారం మహాలక్ష్మిదేవిగా, 9న షష్టి, సప్తమి బుధవారం సరస్వతిదేవిగా, 10న సప్తమి, అష్టమి గురువారం దుర్గాదేవిగా, 11న నవమి శుక్రవారం మహిషాసుర మర్ధినిదేవిగా, 12న దశమి శనివారం రాజరాజేశ్వరిదేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారన్నారు. ఉత్సవాల్లో భక్తులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రెడ్డి అంజినేయులు, లక్క ఎర్రిస్వామి, ఆర్.సి.ప్రసాద్, నిమ్మల ప్రసాద్, ఉట్టి ధనుంజయ, చిట్టా రఘు, ఉట్టి నారాయణస్వామి, కొత్త శ్యామ్, చంగల నాగరాజు, రామన్న పాల్గొన్నారు.

## చదువుతోపాటు క్రీడల్లోనూ రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు

### -ఏపీ స్కూల్ గేమ్స్ నియోజకవర్గస్థాయి పోటీల ప్రారంభోత్సవంలో తహాశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా -అండర్-14, 17 విభాగాల్లో పోటీల్లో పాల్గొనేందుకు తరలివచ్చిన 300 మంది క్రీడాకరులు

ఉరవకొండ, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త


పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న తహాశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా


పరుగు పందెంను జండా ఊపి ప్రారంభిస్తున్న తహాశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణిస్తే ఉజ్వల భవిష్యత్తును సొంతం చేసుకోవచ్చని ఉరవకొండ తహాశీల్దార్ ఎస్.మహబూబ్ బాషా అన్నారు. ఏపీ స్కూల్ గేమ్స్ నియోజకవర్గస్థాయి క్రీడాపోటీలు బుధవారం నుండి పట్టణంలోని ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున అధ్యక్షతన వహించగా తహాశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషాతోపాటు ఎంఈఓ హెచ్.ఈశ్వరప్ప, పాఠశాల ఎస్ఎంసీ చైర్మెన్ బి.గోపాల్, మాజీ ఎంపీపీ వి.సుంకరత్నమ్మ, టీడీపీ మండల, పట్టణ అధ్యక్షులు ఎన్.విజయభాస్కర్, మాదినేని రామాంజినేయులు, కార్యదర్శి మోపిడి గోవిందు, వేల్పుల శ్రీనివాసులు, రాంబాబు తదితరులు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. తొలుత జాతీయ జండాను ఎగుర వేసిన తహాశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా పరుగు పందెం పోటీలను జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్బంగా అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో వక్తలు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం స్కూల్ గేమ్స్‌ను మండల, నియోజకవర్గ, జిలా ్ల, రాష్ట్రస్థాయిల్లో నిర్వహిస్తోందన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలను చదువుతోపాటు క్రీడల్లోనూ ప్రోత్సహించాలని అప్పుడే వాడే దేశం గర్వించదగ్గ ఉత్తమ క్రీడాకారులుగా రాణిస్తారన్నారు. పోటీలకు నియోజకవర్గంలోని ఉరవకొండ, వజ్రకరూరు, బెలుగుప్ప, విడపనకల్లు, కూడేరు మండలాల్లోని పాఠశాలల నుండి 300 మంది క్రీడాకారులు హాజరయ్యారు. వారికి అండర్-14, 17 విభాగాల్లో బాల బాలికలకు యోగ. చెస్, షటిల్ బాడ్మింటన్, ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, పరుగు పందెం పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు భోజనం, తాగునీటి వసతిని కల్పించారు. ఈ కార్యక్రమంలో పోటీల కో ఆర్డినేటర్లు మారుతి ప్రసాద్, రాజేష్, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం బాధ్యులు అక్కులప్ప, శ్రీనివాసులు, సత్యనారాయణ, కళ్యాణి, రాజశేఖర్, అయూబ్‌ఖాన్, కళా సుధాకర్, వ్యాయామ ఉపాధ్యాయులు నాగరాజు, ప్రభాకర్, మంజునాధ్, రాఘవేంద్ర, శివ, రమేష్, చంద్ర, లక్ష్మి, లత, రుద్ర, అనీత లతా, బాలం సంజీవ్‌కుమార్, హరి, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రాకెట్లలో వివాహ వయసు, పీసీ పీఎన్‌డీటీ చట్టంపై అవగాహన

### - 21 సంవత్సరాలు నిండాకే వివాహం చేయాలని సూచన


ఉరవకొండ, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త


రాకెట్ల గ్రామంలో పీసీ పీఎన్‌డీటీ చట్టంపై జరిగిన అవగాహన కార్యక్రమం దృశ్యం

మండల పరిధిలోని రాకెట్ల గ్రామంలో స్థానిక పీహెచ్‌సీ ఆధ్వర్యంలో బుధవారం వివాహ వయసు, పీసీ పీఎన్‌డీటీ చట్టంపై అవగాహన కార్యక్రమం జరిగింది. పీహెచ్‌సీ సీహెచ్‌ఓ నాగరంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ షఫీ మాట్లాడుతూ అమ్మాయిలు, అబ్బాయిల వయసు 21 సంవత్సరాలు నిండిన తరువాతే వివాహం చేయాలన్నారు. బాల్య వివాహాల నిరోధక చట్టం ప్రకారం చిన్న వయసులో వివాహం చేయడం నేరమన్నారు. దీనివల్ల చదువు, ఆరోగ్యం పాడవుతుందన్నారు. ముఖ్యంగా అమ్మాయిలు చిన్న వయసులోనే గర్భం దాల్చి అనేక అనారోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఆడ, మగ ఇద్దరు సమానమేనన్నారు. గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట రిత్యా నేరమని పీసీ పీఎన్‌డీటీ చట్టం గూర్చి అవగాహన కల్పించారు. ఈ కార్య క్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు శేఖర్, స్వర్ణలత, ఏఎన్ఎం కుమారి బాయి తదితరులు పాల్గొన్నారు.

## తొమ్మిదేళ్ల బాలుడికి ఏ పాజిటివ్ రక్తదానం

ఉరవకొండ, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త


రక్తదానం చేస్తున్న సతీష్‌కుమార్

అనారోగ్యానికి గురైన ఉరవకొండ పట్టణానికి చెందిన 9 సంవత్సరాల బాలుడికి రైల్వే ఉద్యోగి సతీస్‌కుమార్ తన ఏ పాజిటివ్ రక్తాన్ని దానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారని లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు రంజాన్ తెలిపారు. ఉరవకొండ పట్టణంలోని జానకిరామయ్య హాస్పిటల్‌లో బాలుడు చికిత్స పొందుతుండగా అతనికి అత్యవసరంగా రక్తం ఎక్కించాల్సి వచ్చిందని బాలుడి కుటుంబ సభ్యులు లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్‌ను సం ప్రదించగా సతీష్ కుమార్‌కు విషయం తెలియజేయగానే ఆయన గోపి బ్లడ్ బ్యాంకుకు వచ్చి రక్తం ఇచ్చారన్నారు. దీంతో బాలుడి కుటుంబ సభ్యులు రక్తదాత, లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## రాకెట్లలో విరబూసిన బ్రహ్మకమలం

ఉరవకొండ, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త


విరబూసిన బ్రహ్మకమలం

మండల పరిధిలోని రాకెట్ల గ్రామంలో పెన్న హోబిళం లక్ష్మినరసింహస్వామి ఆలయ కమిటీ మాజీ ఛైర్మెన్ యం.అశోక్‌కుమార్ ఇంట్లో అరుదైన బ్రహ్మ కమలం విరబూసింది. మంగళ వారం అర్థరాత్రి బ్రహ్మకమలం విరమూసిన వెంటనే కుటుంబ సభ్యులు కమలానికి పూజలు నిర్వహించారు. హిందూ పురాణాల ప్రకారం బ్రహ్మకమలాలపై బ్రహ్మదేవుడు కూర్చుని ఉంటాడని చెబుతారు. అరుదుగా ఏడాదికొకసారి విరబూసే బ్రహ్మకమాలాలు ఇదివరకు హిమాలయా పర్వతాల్లో అరుదుగా లభించిన మొక్క కాగా అది కాలక్రమేనా ప్రతి ఇంటి ఆవరణంలోనూ పెంచడం జరుగుతూ వస్తోంది. ఈ మొక్కపై ఆకులే పువ్వుగా రూపాంతరం చెందుతాయని చెబుతారు.

## చిన్నముష్టూరు గ్రామంలో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం

### - ఇంటింటికీ వెళ్లి కరపత్రాల పంపిణీ చేసిన అధికారులు, టీడీపీ నాయకులు

ఉరవకొండ, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త


ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

మండల పరిధి లోని చిన్నముష్టూరు గ్రామంలో బుధవారం 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాల మేరకు అధికారులు, టీడీపీ నాయకులు ఇంటింటికీ వెళ్లి గడిచిన 100 రోజుల్లో కూటమి ప్రభుత్వం అమలు చేసిన కార్యక్రమాలను ప్రజలకు వివరించి స్టిక్కర్లు అతికించారు. ఈ సందర్బంగా గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నేత నెట్టం రాంబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నిరుద్యోగ యువతకు అండగా మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టుల భర్తీకు చర్యలు, ఎన్టీఆర్ భరోసా పింఛన్ మొత్తం 4వేల రూపాయలకు పెంపు, ప్రతినెలా 1వ తేదీనే ప్రభుత్వ ఉద్యోగలందరికీ జీతాలు, ధాన్యం కొనగోలు బకాయిల చెల్లింపు, స్థానిక సంస్థలకు నిధులు, అన్న క్యాంటీన్ల పునః ప్రారంభం, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, వరద బాధితులకు సహకారం అదించిందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమణకుమార్, ఎఫ్‌పీ షాపు డీలర్ నెట్టం శివరాం, నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళశాలల్లో మధ్యాన్న భోజనాన్ని పునరుద్ధరించాలి

### - తహాశీల్దార్ కార్యాలయం ముందు విద్యార్థి సంఘాల ధర్నా

ఉరవకొండ, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త


తహాశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాన్న భోజన పథకాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం వివిధ విద్యార్థి సంఘాలు పట్టణంలోని మండల తహాశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించాయి. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి వందలాది మంది విద్యార్థులు ర్యాలీగా తహాశీల్దార్ కార్యాలయం చేరుకొని అక్కడ బైటాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్బంగా నాయకులుమాట్లాడుతూ 2018లో టీడీపీ ప్రభుత్వం జూనియర్ కళాశాలల్లో మధ్యాన్న భోజన పథకాన్ని అమలు చేసి పేద విద్యార్థుల కడుపునింపిందన్నారు. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఈ పథకాన్ని రద్దు చేసిందన్నారు. రాష్ట్రంలో నేడు మళ్లీ టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దృష్ట్యా జూనియర్ కళాశాలల్లో మధ్యాన్న భోజన పథకాన్ని పునః ప్రారంభించాలని కోరారు. ధర్నా అనంతరం తహాశీల్దార్‌ఎస్.మహబూబ్‌బాషాకు వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో ఆర్ఎస్‌వైఎఫ్ జిల్లాప్రధానకార్యదర్శి భీమేష్, ఏఐఎస్ఓ జిల్లా ఉపాధ్యక్షులు రామాంజినేయులు, ఆర్ఎస్‌యూ జిల్లా కార్యదర్శి చిరంజీవి, ఎస్‌జేఎస్‌యూ మండలఅధ్యక్షులు స్వర్ణసాగర్,పీఎస్ఎఫ్ఐ నియోజకవర్గ కార్యదర్శిభాస్కర్, ఆర్ఎస్‌వైఎఫ్‌నాయకులు ఠాగూర్, వంశీ, కిషోర్, ఆనంద్, పీఎస్‌యూనాయకులు కిరణ్‌కుమార్,చరణ్‌కుమార్ పాల్గొన్నారు.

